2023, నవంబర్ నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 1 సంచిక: 11

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

**సర్వేంద్రియానాం నయనం ప్రధానం**

www.ruraleye.org

## చైర్మెన్ గారి సందేశం



### ప్రియమైన మిత్రులారా నమస్తే

తమసోమా జ్యోతిర్గమయ పత్రిక ప్రారంభించి ఈ పత్రికతో ఒక ఏడాది అయినది. ఈ ఏడాది కాలంలో ఆసుపత్రిలో పలు విధములైన క్రొత్త నిర్మానాలు మరియు రిపేర్ పనులు జరుగుతున్నవి. మా డాక్టర్స్ మరియు విజిటింగ్ డాక్టర్స్ అంకిత బావంతో సేవలందిస్తున్నారు. 65 ఇంచుల టీవీలు-2 ఆసుపత్రిలో అమర్చడం జరిగింది, మా దగ్గర ఉన్నటువంటి ఆసుపత్రిపై వీడియోలు ఈ టీవీల ద్వారా పేషెంట్స్ సౌలభ్యం కొరకు అమర్చడం జరిగింది. స్కూల్ క్యాంప్స్ యధావిధిగా నడుస్తున్నవి. గత 15 రోజులుగా క్యాంపు OTలు రిపేర్‌లో ఉన్నాయి అందువల్ల ఉచిత సేవలు నిలిచిపోయాయి.

మీ

**(లయన్ కొండా వేణు మూర్తి)**

చైర్మన్- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,

డా. భాస్కర్ మాధెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి.

Email: kvm5678@gmail.com

Mobile: 63097 20222

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. మాఢెకర్ చారిటేబుల్ ఐ హాస్పిటల్ ఎప్పటికప్పుడు చికిత్సా విధానంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకుంటూ రోగులకు నవీకరించిన చికిత్సా విధానాన్ని అందిస్తూ వస్తున్నది. అందులో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి అత్యాధునికమైన చికిత్సా యంత్రాలను కొనుగోలు చేస్తూ వైద్యం అందిస్తున్నది. అంతేకాకుండా హాస్పిటల్ సేవలు మరింత విస్తరించాలనే తలంపుతో ఉచిత వైద్యమే కాకుండా అతి తక్కువ రుసుములతో అందరికీ నేత్ర వైద్య సేవలు అందిస్తున్నది.

హాస్పిటల్‌లో నూతనంగా విస్తరించిన ఆధునిక వసతుల గురించి అందరికీ తెలియజేయాలనే ఉద్దేశ్యంతో నవంబరు 2వ తేదీ, 2023 రోజున లయన్స్ జిల్లా 320G నుండి అన్ని క్లబ్బుల అధ్యక్షులను మరియు క్లబ్ అధికారులని హాస్పిటల్‌కు ఆహ్వానించడమైనది. సుమారు 50కి పైగా క్లబ్బుల నుండి అధ్యక్షులు మరియు ఇతర అధికారులు రావడం జరిగినది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హాస్పిటల్ ఛైర్మెన్ లయన్ కొండ వేణుమూర్తి గారు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవలగురించి తెలియజేయడం జరిగినది. ఇటీవలి కాలంలో ప్రవేశపెట్టిన నేత్రజ్యోతి స్కీమ్ గురించి మరొక్కమారు తెలియజేశారు. హాస్పిటల్‌లో కార్పొరేట్ హాస్పిటల్‌లకన్నా ఏ మాత్రం తగ్గకుండా అంతకన్నా మెరుగైన సేవలు అత్యాధునికమైన యంత్ర పరికరాలతో అందిస్తున్నామని తెలియజేశారు. కేవలం క్యాటరాక్ట్ సేవలే కాకుండా హైదరాబాదులో మాత్రమే అందుబాటులో ఉండే మెల్లకన్ను, డయాబెటీస్ రెటీనా మరియు గ్లాకోమా సేవలు కూడా ప్రారంభించినట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ చిదుర సురేశ్ మాట్లాడుతూ ప్రతి వారంలో 4 రోజులు సోమ, మంగళ, గురు, మరియు శు క్రవారాలలో గ్రామీణ ప్రాంతాలలో అవుట్ రీచ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ అధికారులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకుని తమ తమ ప్రాంతాలలో క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలని ఎన్ని క్యాంపులైనా నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. హాస్పిటల్ ట్రస్టు కార్యదర్శి లయన్ ప్రకాష్ హెూల్లా మరియు కరీంనగర్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు సింగమరాజు సభానుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గవర్నరు లయన్ హన్మాండ్ల రాజిరెడ్డి, అతిథులుగా విచ్చేసిన జిల్లా మొదటి ఉప గవర్నరు లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, జిల్లా రెండవ ఉప గవర్నరు లయన్ సింహరాజు కోదండరాం గార్లు సభికులనుద్దేశించి మాట్లాడారు.

కార్యక్రమారంభంలో డా. శ్వేత పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునికమైన యంత్ర

పరికరాలు మరియు చికిత్సా విధానం గురించి విపులంగా వివరించి నేత్రవైద్యానికి సంబంధించిన సభికుల సందేహాలను నివృత్తి చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో నేత్రవైద్య శిభిరాలను నిర్వహించిన క్లబ్బులకు హాస్పిటల్ తరపున ఒక కానుక అందజేశారు.

ఈ కార్యక్రమ సందర్భంగా హాస్పిటల్ ఛైర్మెన్ లయన్ కొండా వేణుమూర్తి గారు నేత్రజ్యోతి పథకానికి సహకరించాలని ఇచ్చిన పిలుపుకు స్పందించిన లయన్ మిత్రులు తక్షణమే విరాళాలు ఇవ్వడం జరిగినది. వారందరికి ఛైర్మెన్ గారు కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం ఆహ్వానితులందరికి హాస్పిటల్ అందిస్తున్న నేత్రవైద్య సేవలను, అందుబాటులో ఉన్న వసతులను మరియు అత్యాధునికమైన యంత్రపరికరాలను ప్రత్యక్షంగా చూపించారు.

చివరగా ఆహ్వానితులందరికి మధ్యాహ్న విందుబోజనం ఏర్పాటు చేశారు.

## నేత్రజ్యోతి పథకానికి విరాళామందించిన లయన్స్ క్లబ్ సభ్యులు

| | | |
|---|---|---|
| 1. | డా. సుగుణకర్ రెడ్డి | 2,000/- |
| 2. | వి.చంద్రమోహన్ కోరుట్ల | 2,000/- |
| 3. | లక్కీరెడ్డి సంతోష్ రెడ్డి | 2,000/- |
| 4. | గుంటుక చంద్రప్రకాష్ | 20,000/- |
| 5. | కాంతల రాజిరెడ్డి | 2,000/- |
| 6. | బళ్ళు శంకర్‌లింగం,గరిమిళ్ల | 2,000/- |
| 7. | జి.కోమల్ రెడ్డి బాలాజినగర్ | 6,000/- |
| 8. | సత్యనారాయణ, ధర్మపురి | 10,000/- |




n Simharaju Koda
Ram
Second Vice District Go
LIONS CLUB KARIMNAGAR
CHARITABLE EYE HOSPITAL


Guests of Honour:
shwar Rao
Lion
araju Kodanda Ram
Vice District Governor
Lion Konda Venu M
Chairman – Eye Ho
We Serve With
Nethra Jyothi
LIONS CLUB KA


raju Kodanda Ra
e District Governor
GUEST HOUSE
LIONS CLUB KARIMNAGAR
CHARITABLE EYE HOSPITAL


n Simharaju Kodanda R
Second Vice District Governor
rthy
ANITY
LIONS CLUB KARIMNAGAR
CHARITABLE EYE HOSPITAL


haraju Kodanda Ram
d Vice District Governo
LIONS CLUB KARIMNAGAR


Lion Simhara
odanda Ram
Second Vice
ct Governor
u Murthy
Hospital
n HUMANITY
kka Bharat
kka QR
LIONS CLUB KARIMNAGAR
CHARITABLE EYE HOSPITAL
REKURTHI


REKURTHY, KARIMNAGAR
Chief Guest:
Lion Hanmandla Raji Reddy
District Governor
Guests of Honour:









## ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.



**డిసెంబర్ నెలలో**

**డా. బచ్చు సింధు**
**14 డిసెంబర్, 2023**
**గ్లాకోమా సేవలు**



**జనవరి నెలలో**

**డా. తులసి ప్రియ**
**8 జనవరి, 2023**
**మెల్లకన్ను సేవలు**




**డిసెంబర్ నెలలో**

**డా. పావని రెడ్డి**
**21 డిసెంబర్, 2023**
**డయాబెటీస్**
**రెటీనా సేవలు**

# నేత్రజ్యోతి

## .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి




మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.

Facebook ద్వారా మన హాస్పిటల్ గురించిన డాక్యుమెంటరీ వీడియో సుమారు 8,02,778 మంది వీక్షించారు. మరి మీరు కూడా చూడండి ఆలస్యమెందులకు.

**https://youtu.be/MVczFlyo17Q**

**https://youtu.be/yTG2TnnSmt4?si=WA4OSI5ylJCBVs3f**

# అవుట్ రీచ్ క్యాంపుల సమాచారం

**మొగిలిపేట గ్రామంలో** నవంబర్ 1వ తేదీ రోజున నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో 145 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 24 మందికి నేత్ర సమస్యను గుర్తించి వారికి రేకుర్తి ఐ హాస్పిటల్‌లో క్యాటరాక్టు ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.

2, నవంబర్ 2023 తేదీన **బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెజ్జంకి గ్రామంలో** ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించాము. 120 మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించగా అందులో 5 మందికి ఆపరేషన్ అవసరం కాగా రేకుర్తి హాస్పిటల్‌లో ఆపరేషన్ నిర్వహించి వారికి చూపు ప్రసాదించడం జరిగినది.




నవంబర్ 4వ తేదీన **పర్కాల్ పట్టణంలో** నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో 156 మంది పరీక్షలు చేయించుకున్నారు. అందులో 36 మందికి క్యాటరాక్టు సమస్యను గుర్తించి వారికి రేకుర్తి హాస్పిటల్‌లో ఉచిత ఆపరేషన్ చేసి చూపు ప్రసాదించడం జరిగినది.



**మేడిపల్లి గ్రామంలో** నవంబరు 6వ తేదీన ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించాము. ఈ శిబిరంలో 140 మంది వృద్ధులను పరీక్షించడం జరిగినది. అందులో 20 మందికి నేత్ర సమస్యను గుర్తించి రేకుర్తి హాస్పిటల్‌లో ఆపరేషన్ చేసి కంటి చూపును ప్రసాదించడం జరిగినది.



తేదీ 10 నవంబర్, 2023 రోజున **మానకొండూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల**లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. పాఠశాలల నేత్రవైద్య శిభిరాల కో-ఆర్డినేటర్ లయన్ గుండోజు లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 116 మంది విద్యార్థులను పరీక్షించడం జరిగినది. వారిలో 11 మంది విద్యార్థులకు నేత్ర సమస్య గుర్తించి వారికి తగిన వైద్యం చేయించుకోవాల్సిందిగా సూచించడం జరిగినది.





ఆపరేషన్ తర్వాత రోగులతో హాస్పిటల్ చైర్మెన్ లయన్ కొండ వేణుమూర్తి,
వైస్ చైర్మెన్ లయన్ చిదుర సురేశ్, తదితరులు



హాస్పిటల్ స్టోర్ రూమ్



Patients waiting at OP Area






**Patients at Medical Shop** **Patients at Refraction Area**



వేచి ఉండే పేషెంట్ల కోసం హాలులో ఒక పెద్ద 65 ఇంచుల TV పెట్టడం జరిగింది.
ఈ TVని డా. హారిక ప్రారంభించారు. ఈ TVలో ఎల్లవేళలా హాస్పిటల్‌కు సంబంధించిన వీడియోలు, ఫోటోలు
పేషెంట్లకు చూపించబడుతాయి.

# లయన్స్ క్లబ్ మిత్రులకు ముఖ్య వినతి

మీరు ఎంతో శ్రమకోర్చి, మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి పేద ప్రజల కొరకు చేస్తున్న సేవ అభినందనీయం. మీయొక్క సేవకు తగిన ప్రాచుర్యం తేవాలనే తలంపుతోనే ఈ పత్రిక ప్రచురిస్తున్నాము.

కాబట్టి దయచేసి మీరు నిర్వహించే నేత్ర వైద్య శిభిరాల యొక్క సమాచారం, అనగా నేత్ర వైద్య శిభిరం ఎక్కడ నిర్వహించినది, పాల్గొన్న లయన్స్ అధికారులు, సభ్యులు మరియు ఇతర గ్రామ అధికారుల పేర్లతో పాటు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు మరియు శస్త్ర చికిత్స ఎంతమందికి చేయించారు, మొదలగు వివరాలు మరియు కనీసం రెండు ముఖ్యమైన ఫోటోలు మీ క్లబ్ బ్యానరు కనిపించేవిధంగా తీసుకొని మా ఈమెయిల్‌కు లేదా వాట్సప్ ద్వారా పంపించండి.

**Email: kvm5678@gmail.com**

**వాట్సప్ నంబరు: 63097 20222**

**www.ruraleye.org**

## Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

## NOVEMBER PERFORMANCE

- Total outreach camps conducted - 8
- Total OP saw - 2022
- Total surgeries performed - 614
  (Paying- 506 Free- 108)
- Retina Op-82
- OCTs-48
- Injections - 5
- Greenlaser -1
- VFA - 2
- Glaucoma OP - 43
- VFA - 23
- YAG laser - 8
- Squint OP - 6
- School camps conducted - 8
- Students checked - 398
- Found vision error in students - 45

*November month surgeries are less, because our Operation Theatre is under maintenance*

**Konda Venu Murthy**
Chairman

# ఆసుపత్రిలో ఉన్న కొన్ని అత్యాధునికమైన మెషిన్లు



Manual Keratometer

RVM_7582 కెరాటోమీటర్- దీనిని నేత్రమాపకం అని కూడా పిలుస్తారు, ఇది కార్నియా యొక్క పూర్వ ఉపరితలం యొక్క వక్రతను కొలిచే ఒక రోగనిర్ధారణ పరికరం




Slit lamp

Slit Lamp కంటిని పరిశీలించడానికి, చికిత్స చేయడానికి (లేజర్‌తో) మరియు ఛాయాచిత్రం (కెమెరాతో) ఉపయోగించబడుతుంది.



Visulas Green Laser

RVM_7595 ఆధునిక లేజర్ పరికరం - చాలా సున్నితమైన మరియు ఖచ్చితమైన కంటి చికిత్సలో ఉపయోగిస్తారు.



Zeiss Optical coherence Tomography (OCT)

ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ అనేది రెటీనా యొక్క అధిక రిజల్యూషన్ క్రాస్-సెక్షనల్ ఇమేజ్‌లను పొందేందుకు ఉపయోగించే నాన్‌వాసివ్ ఇమేజింగ్ టెక్నాలజీ.

# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢేకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

- మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటి శుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తోంది.
- ప్రతి నెల క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- వారానికి నాలుగుసార్లు ప్రజల వద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము.
- నేత్ర శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- డయాబెటీస్ రెటీనోపతి, గ్లకోమ మరియు మెల్లకన్ను సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం 100 పడకలు అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం వైద్యులు 6
- మొత్తం సిబ్బంది 55
- ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది
- ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది
- రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది
- ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్‌కమ్‌టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి.

# ఆపరేషన్ తరువాత రోగులకు కొన్ని సూచనలు

## Do's - చేయవలసినవి

1. Follow medicine as advised by the Doctor.
   డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడవలెను.
2. Bring all the prescribed medicines and discharge card every time you come to Hospital.
   మీకు ఇచ్చిన చీటీని మరియు డిశ్చార్జ్ కార్డును ఆసుపత్రికి వచ్చిన ప్రతిసారి తీసుకొని రావలెను.
3. Wash your hands properly and instill one drop of the prescribed medicine.
   చేతులు శుభ్రంగా కడిగి, రోగికి వ్రాసి ఇచ్చిన కంటి చుక్కల మందును ఒక చుక్క మాత్రమే కంటిలో వేయండి.
4. Give a gap of 10-15 minutes between two different eye drops.
   రెండు రకాల చుక్కల మందుల మధ్యన కనీసం 10-15 నిమిషాల వ్యవధి ఇవ్వండి.
5. Use goggles to avoid discomfort from glare and dust for one month.
   కాంతి లేదా వెలుతురు నుండి, దుమ్ము నుండి కంటిని కాపాడడానికి నల్ల అద్దాలు ఒక నెలవరకు వాడండి.
6. You can take your normal diet.
   మీరు ఎప్పటిలాగానే రోజు తినే ఆహారం తీసుకోవచ్చు.
7. You can watch TV/Read/Write.
   మీరు టీవీ చూడడం, చదవడం వ్రాయడం చేయవచ్చు.
8. You can brush and shave. Take care to avoid entry of water into eyes.
   మీ కంటి లోనికి నీరు పోకుండా షేవింగ్ చేసుకోవడం, పళ్ళు తోముకోవడం చేయవచ్చు.

## Don'ts - చేయకూడనివి

1. Do not discontinue medication for any reason.
   ఏ కారణం చేతనైనా కంటి చుక్కల మందు కాని మాత్రలు కాని వేసుకోవడం ఆపకూడదు.
2. Do not rub your eyes. Do not touch the eye with anything like hand kerchief, cloth or tissue paper.
   మీ కంటిని రుద్దటం, కళ్ళు తుడవడానికి చేతి రుమాలు, బట్ట, టిష్యూ పేపర్ లాంటివి వాడటం చేయకూడదు.
3. Do not neglect any general acute infections like Cold, Cough. Consult your doctor immediately.
   జలుబు, దగ్గు, మొదలగు తీవ్రమైన అంటూ వ్యాధులు ఉన్నట్లయితే మీ డాక్టరు వద్దకు వెళ్లడంలో అశ్రద్ధ చేయకండి.
4. Do not lift heavy things in the first week after Surgery.
   కంటి ఆపరేషన్ అయిన తర్వాత మొదటి వారంలో ఎలాంటి బరువులు ఎత్తకూడదు.
5. Do not take head bath for 2 weeks. Do not splash water to wash your eyes for two weeks.
   కంటి ఆపరేషన్ అయిన తర్వాత రెండు వారాల పాటు తల స్నానం చేయకూడదు. కళ్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.
6. Avoid chewing tobacco / Betelnuts etc., Smoking & Drinking Alcohol for one month.
   ఒక నెల వరకు పొగాకు, జర్దా మరియు వాటి ఉత్పత్తులు, వక్కలు నమలడం, పొగ త్రాగడం, మద్యపానం లాంటివి చేయకూడదు.
7. Do not put the eye drops in the other eye prescribed for the operated eye.
   ఆపరేషన్ చేసిన కంటి కొరకు వ్రాసిన చుక్కల మందు ఆపరేషన్ చేయని కంట్లో వేయకూడదు.